నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
శుక్రవారం
16,మే 2025

# భారత్ జవాన్లకు మద్దతుగా ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ

**బాపట్ల – నవభూమి :** మన భారతదేశంపై పిరికిపంద దెబ్బ తీసిన పాకిస్తానీలకు ఆపరేషన్ సింధూర్ ద్వారా తగిన బుద్ధి చెప్పిన మన భారతదేశ సైనికుల సాహసం గొప్పదని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా చేపట్టిన మన భారత సైనికులకు సంఘీభావంగా ది. శుక్రవారం సాయంత్రం 4:00 గంటలకు బాపట్ల పట్టణంలోని చీలు రోడ్డు సెంటర్ నుండి జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద వరకు జాతీయ జెండాలు పట్టుకొని ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా జరగబోయే ఈ ర్యాలీలో పలువురు వ్యాపారవేత్తలు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజలు, విద్యార్థులు,వివిధ హోదాలో ఉన్న ఉద్యోగస్థులు, ఎక్స్ ఆర్మీ ఉద్యోగస్తులు,అలాగే యువతి యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు బాపట్ల నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రజలు పట్టణ మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.మన భారతదేశంపై దాడులు జరిగితే ఎటువంటి బుద్ధి చెప్పాలో మన ఆర్మీ జవాన్లు ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పడం గర్వంగా ఉందన్నారు. శుక్రవారం మనందరం చేసే కార్యక్రమం భవిష్యత్ తరాలకు ఆదర్శం కావాలని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ జాతీయ జెండాలతో పాల్గొనాలని పేరుపేరునా ఓ భారతీయ పౌరుడిగా కోరుతున్నానని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.



## భాజపా టిడిపి జనసేన కూటమి బలోపేతానికి 3 పార్టీలు సమన్వయంతో ముందుకు వెళ్లాలి

### దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ భాజపా కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ



**దెందులూరు మే 15 నవభూమి:**భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం జనసేన కూటమి బలోపేతానికి అందరూ సమన్వయంతో మూడు పార్టీలను గౌరవిస్తూ అందరూ కలిసి మెలిసి ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్యకృష్ణ అన్నారు. గురువారం దెందులూరు నియోజకవర్గం, ఏలూరు రూరల్ మండలం, ప్రత్తికోళ్లలంక గ్రామంలో... భారత జనతా పార్టీ(%దీభీ%)లో ఉన్న కార్యకర్తలను చిన్న చూపు చూడటంతో ఆ గ్రామంలో చిన్న చిన్న సమస్యలు ఉండటంతో... అక్కడ సమస్యను పరిష్కరించడానికి...భారత జనతా పార్టీ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ శ్రీ గుమ్మడి చైతన్య కృష్ణ, ఏలూరు రూరల్ మండల ప్రెసిడెంట్ శ్రీ శంకారపు సుబ్రహ్మణ్యం , మాజీ ప్రెసిడెంట్ శ్రీ వేగుంట దుర్గా మల్లేశ్వర చౌదరి , మండల ఎస్సీ మోర్చా ప్రెసిడెంట్ శ్రీ బోడిగడ్డ సుభాకర్ ,మరియు బీజేపీ కార్యకర్తలు వెళ్లి ఆ గ్రామంలో ఉన్న పెద్దలను కలిసి సమస్యను పరిష్కరించడం జరిగింది... మళ్ళీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూసుకుంటామని ఆ గ్రామ పెద్దలు మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## హైస్కూల్‌లో శిక్షణ తరగతులు పరిశీలించిన దెందులూరు మండల విద్యాశాఖ అధికారి అన్నమ్మ



**దెందులూరు మే 15 నవభూమి :**దెందులూరు మండలం శ్రీమతి గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాల నందు పదవ తరగతిలో ఫెయిల్, అయినా విద్యార్థులకు,అన్ని సబ్జెక్టులకు, రోజువారి టైం టేబుల్ ప్రకార%శీ%, విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రత్యేక తరగతులు జరుగుతున్నది ఈరోజు సబ్జెక్టు వారీగా ఫిజికల్ సైన్స్, మరియు సోషల్ సబ్జెక్టు కు ప్రత్యేక తరగతులు జరుగుచున్నవి ఈ ప్రత్యేక తరగతులను దెందులూరు (ఎంఈఓ )మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి కే అన్నమ్మ గారు ప్రత్యేక తరగతులను సందర్శించి ఈ యొక్క ప్రత్యేక తరగతుల్లో,ఉపాధ్యాయ చేత తెలియని విషయాలు తెలుసుకుని, ఇంటిదగ్గర రాత్రి పది గంటల వరకు చదువుకోవాలని విద్యార్థులకు తెలియజేసినారు,అవి చదువుకొని అందరూ పాస్ అవ్వాలని ఆకాంక్షించారు ఈ పాఠశాలలో రోజు ప్రత్యేక తరగతులు జరగడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు వారిని ఉపాధ్యాయులను అభినందించారు, ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి మల్లికార్జున రావు గారు పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బి గణేష్ గారు, పదవ తరగతి విద్యార్థులకు సోషల్ బోధిస్తున్నటువంటి మల్లికార్జున రావు, గ్రంధా పాలకులు గుళ్ళపూడి వెంకటేశ్వరరావు,రికార్డు సహాయకులు జీ వెంకటేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు,

## ఘనంగా పల్లేటి,పోలిమెట్ల వారి నూతన వస్త్రలంకరణ వేడుక

### పాల్గొన్న పాస్టర్ల అసోసియేషన్, బంధువులు






**దెందులూరు మే 15 నవభూమి** :కుటుంబ వ్యవస్థ చాలా పవిత్రమైనదని ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంతర్జాతీయ గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ ఎం.ఎల్.కె రెడ్డి. పాస్టర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు అన్నారు. గురువారం పెదపాడు మండలం పునుకొల్లు గ్రామంలో సీనియర్ పాత్రికేయులు మరియు పెదపాడు చర్చి పాస్టర్ పోలిమెట్ల బాబురావు తనయుడు సీనియర్ రిపోర్టర్ పోలిమెట్ల క్రాంతి భూషణం శ్రీమతి శ్రావణి దంపతుల మేనల్లుడు పల్లేటి –పులిమెట్ల వారి పుష్పాలంకరణ వేడుక లో చి" కార్తికేయన్ (బన్ను), చి" స్నిగ్ధ లకు నూతన వస్త్ర బహూకరణ వేడుకలను దైవజనులు పాస్టర్లు సంఘస్తులు బంధువుల ఆధ్వర్యంలో పునుకొల్లు గ్రామంలో నెక్సన్ దీపక్ ఆక్వా ఫీడ్ నిర్మించిన కృప వేదిక వద్ద వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్కే రెడ్డి, మరియు పెదపాడు పాస్టర్ల అసోసియేషన్ నాయకులు బంధువుల ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను వేడుక నిర్వహించారు ఈ సందర్భంగా పెదపాడు మాజీ ఎంపీపీ మోరు శ్రావణి దశరథ్, టిడిపి సీనియర్ నేత గుత్తా అనిల్, మండల టిడిపి అధ్యక్షుడు లావేటి శ్రీనివాసరావు, పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో నూతన వస్త్ర వేలంకరణ వేడుక నిర్వహించారు. పల్లేటి చినబాబుతి శ్రీమతి కమల కుమారి దంపతులు, చిన్నాన్న చిన్నమ్మ బేతపూడి నవీన్ శ్రీమతి కవిత, తాతయ్య అమ్మమ్మ పోలిమెట్ల బాబురావు శ్రీమతి మరియమ్మ పాల్గొన్నారు. బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### రామదండు ఆధ్వర్యంలో

# సర్ ఆర్థర్ కాటన్ 223వ జయంతి





**దెందులూరు మే 15 నవభూమి:**ఆంధ్రప్రదేశ్ ప్రజలు రైతులు చాలా మంచివారని వారికి మంచి చేస్తే చెడ్డవారిని సైతం గుండెల్లో పెట్టుకుంటారని అందుకే రైతులు కోసం దవలేశ్వరం ప్రాజెక్టు కట్టించిన సర్ ఆర్థర్ కాటన్ దొర ను రైతులు ఇప్పటికి కూడా దేవుని లా కొలుస్తూన్నారని తణుకు ప్రగతి విద్యా సంస్థల చైర్మన్ మోటపర్తి రాజా .సుగిశెట్టి నూకరాజు అన్నారు. కాటన్ దొర జయంతి పురస్కరించుకుని లైబ్రరీ సెంటర్ వద్ద బత్తిన వెంకటేశ్వరరావులి (వెంకన్న) ఏర్పాటుచేసిన కాటన్ విగ్రహం వద్ద ఈరోజు కాటన్ 223వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాసంస్థల అధిపతి మొటపర్తి రాజా కాటన్ గారిని పుష్ప మాల వేసి నివాళులర్పించారు.. సిపిఎం నాయకులు బలగం అప్పారావు , వెంకటాద్రి మాస్టారు,సుగ్గిశెట్టి పిచ్చేశ్వరవు, నందమూరి వెంకటరత్నం ,కొలుసు గణపతి, సంపంగి వేణుగోపాల తిలక్, దేవినేని తులసీదాసు, డాక్టర్ బాబు , తోట రమణయ్య, మటపత్తి శివాజీ , కొర్లిపర బ్రహ్మం, కొట్టగల రామారావు, సప్ప శ్రీనివాసు, విష్ణు, మేడిద ఉరుము, ప్రగల్లపాటి వెంకటేశ్వరరావు, బత్తిన శ్రీనివాసరావు ,బత్తిన తిరపతయ్య, మిరపల రాజేష్, బాలాజీ ,హేమంతు,నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొటపర్తి రాజా మాట్లాడుతూ అపర భగీరధుడు ఆంధ్రప్రదేశ్లో మన జిల్లాని అన్నపూర్ణ జిల్లాగా పేరు వచ్చే విధంగా బ్యారేజ్ ని నిర్మించారు . ఇలాంటి ఇంజనీర్లు మన భారత దేశంలో మరల పుట్టాలి అని తెలియజేశారు.రామదండులి సభ్యుడు నూకరాజు మాట్లాడుతూ కాటన్ గారి 223వ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు .ఈ భూమ్మీద ప్రకృతిని వ్యతిరేకించినవారు బాగుపడిన సందర్భాలు లేవు. కాబట్టి ఎవరూ కూడా ప్రకృతిని వ్యతిరేకించకూడదు అని తెలియజేశారు. శుభకార్యాలు అప్పుడు మనకి నచ్చని ఆహార పదార్థాలని చాలా పాడు చేస్తున్నాము .ఒక శుభకార్యం లో పాడైన ఆహార పదార్థం ఒక కుటుంబానికి జీవితాంతం సరిపోతుంది. కాబట్టి ఎవరికి వారు ఆహార పదార్థాలు పాడు చేయకుండా ఉండాలని తెలియజేశారు. మన తల్లి ఎంతో కష్టపడితే ఈ భూమ్మీదికి రావడం జరిగింది, ఏదో ఒకనాడు భూమిని వదిలి వెళ్ళిపోతాము మనం శాశ్వతం కాదు ,కానీ శాశ్వతంగా ఉండే వాటికోసం తాపత్ర పడుతున్నాము. అలాంటి మనసుని హృదయాన్ని మార్చుకోవాలి. శాశ్వతంగా ఉండే వాటి గురించి తాపత్రపడాలని తెలియజేశారు . రామదండు ఆధ్వర్యంలో గంగానమ్మకి 216 కలిశాలతో జలాభిషేకం జరిగిన తర్వాత దెందులూరు గ్రామంలోని పంటలు అభివృద్ధి చెందటం ప్రజలు ఆనందంగా సంతోషంగా ఉన్నారని విషయాన్ని గమనించమని తెలియజేశారు. రైతులు బాగుంటే ప్రజలందరూ బాగుంటారు అనే ఉద్దేశంతో లిరామదండులి జూన్ 11 వ తారీఖున లిఏరువాక పౌర్ణమిలి కార్యక్రమాన్ని చేయటానికి సిద్ధపడుతుంది. ఈ కార్యక్రమంలో సుమారు 58 నాగళ్లతోలి భూమిని దున్ని సాంప్రదాయ పద్ధతుల్లో పూజా కార్యక్రమాలు చేసి భూమిని దున్నటం జరుగుతుందని ,రైతులందరూ ఈ కార్యక్రమం పాల్గొనాలని తెలియజేశారు.

### దెందులూరులో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి అన్నమ్మ ,సూపర్వైజర్ చిట్టెమ్మ



**దెందులూరు మే 15 నవభూమి :**ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాలను నిర్వహించాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ అంగన్వాడి కేంద్రాలను శుభ్రంగా ఉంచుతూ నాణ్యమైన మంచి పౌష్టహారాన్ని అంగన్వాడీ టీచర్లు చిన్నారులకు గర్భిణీలకు భారంతులకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని దెందులూరు మండల విద్యాశాఖ అధికారి అన్నమ్మ అన్నారు. గురువారం దెందులూరు బాలిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని దెందులూరు సెక్టార్ సూపర్వైజర్ చిట్టమ్మతో కలిసి విద్యాశాఖ అధికారి అన్నమ్మ పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి నిర్వహణ పట్ల ఎంఈఓ అన్నమ్మ సంతృప్తి వ్యక్తం చేశారు.

### ఏలూరు రూరల్ మండలం అధ్యక్షుడిగా నంబూరి నాగరాజు నియామకం



**దెందులూరు మే 15 నవభూమి :**"ఏలూరు రూరల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులుగా రెండోసారి కూడా నంబూరి.నాగరాజు మండల పార్టీ కార్యదర్శిగా పైడిపాటి శేఖర్ ని ఎంపిక చేయటం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఉదయం ఏలూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నంబూరి.నాగరాజు , సెక్రటరీ శేఖర్ గారు రూరల్ టిడిపి నాయకులతో కలిసి దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఏలూరు రూరల్ మండలంలో తెలుగుదేశం పార్టీనీ మరింత బలోపేతం చేసే విధంగా అన్ని గ్రామాలను సమన్వయం చేసుకుంటూ నాయకులు, కార్యకర్తలు, సమన్వయంతో సమిష్టిగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత నేతల రవి. టిడిపి నేతలు పాల్గొన్నారు.

### నిరుపేద విద్యార్థులకు

# నాణ్యమైన విద్య అందించడమే నా లక్ష్యం

**నెల్లూరు,మే 15,(నవభూమి)::**నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ తరహా విద్యను అందించడమే లక్ష్యం అని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు.నెల్లూరులోని విఆర్ హైస్కూల్ ని కార్పొరేట్ తరహా వసతులతో రాష్ట్రంలోనే ఒక బెస్ట్ స్కూల్ గా తీర్చిదిద్దుతానని అయన వెల్లడించారు.వీఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులను గురువారం మంత్రి నారాయణ పరిశీలించారు.తొలగించిన భవనాల స్థానంలో ప్లే గ్రౌండ్ ఏర్పాటుపై అధికారులకు మంత్రి పలు సూచనలు అందజేశారు.కాపౌండ్ వాల్ పటిష్టంగా నిర్మించాలని ఆదేశించారు. సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు పేద పిల్లల కోసం నగరం నడి బొడ్డులో ఉన్న వీఆర్ హైస్కూల్ ను పునరుదరిస్తామని హామీ ఇచ్చానని,దాని ప్రకారం ఎన్ సి సీ ఆధ్వర్యంలో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు.ఎన్నికల సమయంలో నెల్లూరు నగరంలో 94వేల ఇళ్లు ఉండగా 84 వేల ఇళ్ళు తిరిగానని,పేదపిల్లల చదువుల దుస్థితి స్వయంగా చూసిన తరువాత వాళ్లందరికీ కార్పొరేట్ తరహాలో విద్యాలయం ఏర్పాటు చెయ్యాలని ఆలోచన వచ్చింది అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువవున్న పిల్లలకే వి ఆర్ హైస్కూల్ లో అవకాశం కల్పిస్తామన్నారు. ఏడాదికి వెయ్యిమందిచొప్పున ఐదేళ్లకు ఐదువేల మంది పేదపిల్లలకు అడ్మిషన్ కల్పిస్తానన్నారు. స్కూల్ కు దగ్గరగా ఉన్న 6నుండి 10వ తరగతులు చదివే పిల్లలకు సైకిల్స్ ఇస్తామని,మరి కొంత మందికి ఉచిత ట్రాన్స్పోర్ట్ కల్పిస్తామని, ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ ఉచిత పౌష్టికాహారం అందిస్తామన్నారు. కార్పొరేట్ ను తలదన్నే రీతిలో సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. పాడుబడ్డ భవనాలు తొలగించి ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.నెలాఖరు లోపు పనులన్నీ పూర్తవుతాయన్నారు.జూన్ 12 నాటికి ప్రారంభిస్తామన్నారు.రాష్ట్రంలోనే మోడల్ స్కూల్ గా విఆర్సీ రూపాంతరం చెందబోతోందన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్,కమిషనర్ నందన్,మాజీ జడ్పిటిసి విజేత రెడ్డి,స్థానిక నాయకులు,కార్యకర్తలు,పలు శాఖల అధికారులు, పాల్గొన్నారు.



మంత్రి పొంగూరు నారాయణ

## కోకో పంటకు మద్దతు ధర ఇవ్వాలి

### భారీ ఎత్తున నిరసన





**దెందులూరు మే 15 నవభూమి :**కోకో రైతులకు మద్దతు ధర ఇవ్వాల్సిందే అంటూ దెందులూరు నియోజకవర్గం లోని రైతులు కౌలు రైతులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. దెందులూరు మండల పరిధిలోని జాతీయ రహదారిపై సోమవరపు పాడు వద్ద కోకో రైతుల నిరసన దీక్ష చేపట్టారు ఈ నేపథ్యంలో కోకో రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి రాష్ట్ర రిటైర్డ్ అడిషనల్ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు వచ్చి రైతులకు కౌలు రైతులకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు కే శ్రీనివాస్ తో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**దెందులూరు మే 15 నవభూమి :**మహిళలకు నైపుణ్య శిక్షణలు అందించి, వారి ఆర్థిక ప్రగతికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలిచి ప్రోత్సహిస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దెందులూరు మండలం దెందులూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మహిళల్లో నైపుణ్య అభివృద్ధి కి శిక్షణ అందించడం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందగలుగుతారని తెలిపారు. ఈ ప్రత్యేక శిక్షణలో 90 రోజులు పాటు మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని, శిక్షణ అనంతరం వారికి కుట్టుమిషన్లు కూడా అందించి వారి ఆర్థిక పురోగతికి ప్రభుత్వం సహకరించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు..అదేవిధంగా గత టిడిపి ప్రభుత్వ హయాంలో దెందులూరు నియోజకవర్గంలోని బీసీల సంక్షేమం కోసం ఆదరణ పథకం ద్వారా వారి వృత్తికి అవసరమైన పనిముట్లను సబ్సిడీపై అందించాలనే సంకల్పంతో లక్షలాది రూపాయలైన వస్తువులను తేవడం జరిగితే, మాజీ ఎమ్మెల్యే కొటారు అబ్బయ్య చౌదరి, అతని తండ్రి కొటారు రామచంద్రరావు, బీసీ సంక్షేమ శాఖలోని కొందరు అధికారులు సిబ్బందితో కుమ్మక్కయి అక్రమంగా వస్తువులను తరలించి అమ్ముకోవడం జరిగిందని, దీనిపై చర్యలు చేపట్టాలని ఇప్పటికే ఉన్నతాధికారులను కోరడం జరిగిందని, బీసీల సంక్షేమాన్ని అడ్డుకుని అక్రమాలకు పాల్పడిన ఎవరిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, టిడిపి నాయకులు సంపంగి వేణుగోపాల తిలక్ , బిసి సెల్ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు, ఇరుగుగూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు .దెందులూరు గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, ఎంపిటిసి పెనుబోయిన శేషారత్నం, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్, శ్రీ టెక్నాలజీ సంస్థ రీజినల్ మేనేజర్ ప్రదీప్ నిర్వాహకులు రమేష్ ఆధ్వర్యంలో మూడు నెలల కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గారపాటి కొండయ్య చౌదరి, దెందులూరు ఎంపీడీవో శ్రీదేవి తాసిల్దార్ సుమతి, మాగంటి నాని, కుచ్చర్లపాటేశ్వరరావు, సానిగూడెం గ్రామం మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు, తెలుగు యువత అధ్యక్షులు బూర్లే బాలకృష్ణ (బాలు). టిడిపి కూటమి సభ్యులు పాల్గొన్నారు.



## సబ్సిడీ రుణాల దరఖాస్తులు పరిశీలన: ఎంపీడీవో ప్రసాద్





**ఆత్మకూరు నవభూమి మే 15** :ఏఎస్ పేట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు అయిన సబ్సిడీ ఋణముల కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల సర్టిఫికెట్లు బ్యాంకర్లు పరిశీలించారు. బ్యాంకు మేనేజర్ల సమక్షంలో, ఎంపీడీవో జీవీఎల్ ప్రసాద్ ఆధ్వర్యంలో పరిశీలించారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన బ్యాంకు ఋణములు పొందుటకు అనుముసముద్రంపేట మండలానికి 11 యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. 11 మందికి టార్గెట్ నిర్ణయించగా 62 మంది దరఖాస్తు చేసుకున్నారని ఎంపీడీవో తెలిపారు. వారిలో 48 మంది ఈరోజు జరిగిన దరఖాస్తులు పరిశీలన కార్యక్రమానికి హాజరయ్యారని ఎంపీడీవో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్లు వెంకటేశ్వర రావు, తిలక్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ కృష్ణ మని, ఎంపీడీవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు సన్మానం

**బాపట్ల – నవభూమి :** రాష్ట్ర ప్రభుత్వం 2025,2026 సంవత్సరం నుండి పాఠశాలలను పునర్వ్యవస్థీకరణ చేయుట జరిగినది అందులో భాగంగా బాపట్ల జిల్లాలో మొత్తం పాఠశాలలు 1341, ఫౌండేషన్ పాఠశాలలు116, బేసిక్ ప్రైమరీ పాఠశాలల759, మోడల్ ప్రైమరీ పాఠశాలలు 232, ప్రాథమిక ఉన్నత పాఠశాల 45, ఉన్నత పాఠశాలలు 189 లను పునర్వ్యవస్థీకరించడం జరిగినది ఈ కార్యక్రమం బాపట్ల జిల్లాలో గౌరవ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను విద్యాశాఖ డైరెక్టర్ వి విజయ రామరాజు ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం గౌరవించడం జరిగినది ఇందులో బాపట్ల అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ డి ప్రసాద్ రావు జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ పాల్గొన్నారు.



## కేజీహెచ్‌లో తాగునీటి కష్టాలు!



**విశాఖపట్నం-నవభూమి:** ఉత్తరాంధ్ర ప్రజల ఆరోగ్య ప్రదాయిని కేజీహెచ్‌లో తాగునీటి కోసం రోగులు, వారి బంధువులు అల్లాడిపోతున్నారు. తాగడానికి గుక్కెడు నీళ్లు లభ్యం కాకపోతుండడంతో రోగులు, వారి సహాయకులు బయట వాటర్ బాటిళ్లను కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. గత మూడు, నాలుగు వారాల నుంచి తాగునీటితో పాటు ఇతర అవసరాలకు సరిపడా నీరు లేకపోవడంతో అనేక వార్డుల్లో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆస్పత్రిలో పలుచోట్ల తాగునీటి అవసరాలను తీర్చేందుకు గాను కొళాయిలను ఏర్పాటు చేశారు. అయితే వాటి నుంచి నీరు రావడం లేదని రోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకరోజు ఆయా కొళాయిల ద్వారా నీరొస్తే.. ఆ తరువాత రెండు, మూడు రోజుల వరకు రావడం లేదని, వచ్చిన రోజు కూడా రెండు, మూడు గంటలు మాత్రమే నీరు వస్తోందని వారు చెబుతున్నారు.కేజీహెచ్ భావనగర్ వార్డు ఎదురుగా, పాత బ్లడ్ బ్యాంక్ వద్ద, క్యాజువాల్టీ ఆవరణలో ఉన్న కొళాయిల నుంచి అయితే అసలు నీరే రావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రోగుల సహాయకులు తాగునీటి కోసం వాటర్ బాటిళ్లు పట్టుకుని అనేక వార్డులు తిరగాల్సి వస్తోంది. అన్నిచోట్లా ఇదే పరిస్థితి నెలకొనడంతో తాగునీటిని బయట కొనుగోలు చేసి దాహార్తిని తీర్చుకుంటున్నామని ఓ రోగి సహాయకురాలు రాధ తెలిపారు. కాగా ఆస్పత్రిలోని ఒక సూపర్ స్పెషాలిటీ బ్లాక్ వద్దనున్న కొళాయి నుంచి మాత్రమే నీళ్లు వస్తున్నాయి.

# 339 పనులను ఒకేరోజు ప్రారంభించడం చరిత్ర

◆ నెల్లూరులోని 54 డివిజన్లను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం ◆ రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ◆ 339 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి,ఎంపీ,ఎమ్మెల్సీ,రూరల్ ఎమ్మెల్యే, మేయర్,జిల్లా కలెక్టర్,కమిషనర్







**నెల్లూరు,మే 15,(నవభూమి)::**రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కేవలం 60రోజుల్లోనే 339 అభివృద్ధి పనులను ప్రారంభించడం ఒక చరిత్ర అని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు.గురువారం ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కల్లూరుపల్లి హౌసింగ్‌బోర్డు కాలనీలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 339 అభివృద్ధి పనుల ప్రారంభోత్స కార్యక్రమంలో మంత్రి నారాయణ,పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్సీ బీద రవిచంద్ర,మేయర్ పొట్లూరి స్రవంతి,జిల్లా కలెక్టర్ ఆనంద్,కమిషనర్ వై ఓబులేసు నందన్,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని.. కల్లూరుపల్లి హౌసింగ్‌బోర్డుకాలనీలో 5 కోట్లతో చేపట్టిన సిమెంటురోడ్లు,డ్రైన్లను ప్రారంభించారు.ఆయా డివిజన్లలో స్థానిక నాయకులు,కార్యకర్తలు,ప్రభుత్వ ఉద్యోగులు అభివృద్ధి పనులను ప్రారంభించారు.తొలుత ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించి ఘనస్వాగతం పలికారు. సుమారు రెండు కిలో మీటర్ల మేర భారీ ర్యా లీగా రోడుషో నిర్వ హిస్తూ.. కల్లూరు పల్లికి ప్రజా ప్రతినిధులు చేరుకు న్నారు.దారిపొడవునూ ప్రజలు ప్రజాప్రతిధులను జననీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో 41కోట్ల 32 లక్షలతో చేపట్టిన 399 అభివృద్ధి పనులను 60 రోజుల్లో పూర్తి చేయటం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. పట్టుదలతో శ్రీధర్ రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. ఏడాదిలోపే రూరల్ నియోజకవర్గంలో 231.78 కోట్లతో 816 అభివృద్ధి పనులు చేపట్టడంలో శ్రీధర్‌రెడ్డి సోదరుల కృషిని అభినందించారు. కొండాయపాలెం,భక్తవత్సల నగర్ రైల్వే గేట్ల వద్ద అండర్ బ్రిడ్జిల ఏర్పాటుకు శ్రీధర్ రెడ్డి చేస్తున్న ప్రయత్నం కూడా త్వరలో ఫలిస్తుందన్నారు.గత ప్రభుత్వం పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు.పరిశ్రమలు వెళ్లిపోవటంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయన్నారు.మూడువేల కోట్ల మున్సిపల్ శాఖ నిధులను కూడా దారి మళ్లించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆధ్వర్యంలో రాష్ట్రంలో దార్శనిక పాలన సాగుతోందని,అధోగతి పాల్యెన ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు సీఎం అవిశ్రాంత కృషి చేస్తున్నారన్నారు.8500 కోట్లతో మున్సిపల్ శాఖలో అమృత్ స్కీమ్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని,ఈ పనులు మొదలుపెట్టి రాష్ట్రంలో ప్రతీ ఇంటికీ కొళాయి కనెక్షన్ ఇస్తామన్నారు.టీడీపీ హయాంలో నెల్లూరులో 5800 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు.ఏ మున్సిపాలిటీ నిధులు ఆ మున్సిపాలిటీ అభివృద్ధికే కేటాయించేందుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలి పారు. నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ ఒక్క రూపాయకే కేటాయి స్తామ న్నారు.నెల్లూరు రూరల్ ,సిటీ వేరుకాదని,నెల్లూరులోని 54 డివిజన్లలో సమగ్ర అభివృద్ధి చేస్తామన్నారు త్వరలోనే పొట్టేపాలెం బ్రిడ్జి మంజూరు అవుతుందని,నెల్లూరులో బీసీ భవన్ పనులు కూడా మొద లుపెట్టనున్నట్లు తెలి పారు.నెల్లూరు పార్ల మెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఒకేరోజు 339 పనులను ప్రారంభించడం ఒక ఘనతగా కొనియాడారు. ఇటీవలే ఆమంచర్ల వద్ద ఎంఎస్‌ఎంఈ పార్కును ప్రారంభించడం జరిగిందని,ఈ పార్కులో పరిశ్రమలు ఏరాటెతే యువతకు భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు



లభిస్తాయని చెప్పారు. ఈ దిశగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కృషిచేస్తారని చెప్పారు. రూరల్ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వంలో 11నెలల్లోనే 231 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం సామన్యమైన విషయం కాదని,ఇది ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికే సాధ్యమైందని,గొప్ప పట్టుదల ఉన్న వ్యక్తి శ్రీధర్‌రెడ్డి అని కొనియాడారు. మంత్రి నారాయణ కూడా రాష్ట్రంలో రాజధాని అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకుతీసుకెళ్తునారని, ప్రపంచస్థాయి అత్యుత్తమ నగరంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు ఆయన చేస్తున్న కృషిని ఎంపీ ప్రత్యేకంగా ప్రస్తావించారు.రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు లభించడం మన అదృష్టమని,రూరల్ ప్రజలకు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి దొరకడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా అన్నారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో వుండే వ్యక్తి శ్రీధర్‌రెడ్డి అని,ఏద్కెనా అనుకుంటే కచ్చితంగా సాధించే వ్యక్తి శ్రీధర్‌రెడ్డి అని..శ్రీధర్‌రెడ్డితోనే రూరల్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ఎంపీ కొనియాడారు. రూరల్ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఎప్పుడూ వుంటుందని ఈ సందర్భంగా వేమిరెడ్డి స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయడం సాధారణమని,అయితే అందుకు భిన్నంగా ఒకేరోజు ఆయా ప్రాంతాల నాయకులు, కార్యకర్తల చేత 339 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయించడం సరికొత్త ఆనవాయితీ అని,ఇది ప్రజానాయకుడు శ్రీధర్‌రెడ్డికే సాధ్యమైందన్నారు.శ్రీధర్‌రెడ్డితో తనకు 36 సంవత్సరాల అనుబంధం వుందన్న బీద, తాను విద్యార్థిగా వున్నప్పుడు శ్రీధర్‌రెడ్డి విద్యార్థి సంఘ నాయకుడిగా ఉన్నారన్నారు.ఆనాటి నుంచి నేటి వరకు కూడా శ్రీధర్‌రెడ్డి అదే ఉత్సాహంతో ముందుకుసాగుతున్నారన్నారు.మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా కూడా టార్గెట్ 2029 లక్ష్యంతో ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. ప్రజల అవసరాలు తెలుసుకుని పనిచేయమని సీఎం చంద్రబాబు పదేపదే చెబుతుంటారని,శ్రీధర్‌రెడ్డి,రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని ఇందుకు ఆదర్శంగా తీసుకోవాలని సీఎం చెప్పడం శ్రీధర్‌రెడ్డి పనితీరుకు నిదర్శనంగా ఎమ్మెల్సీ బీద పేర్కొన్నారు.నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ ఒక గొప్ప మహత్తరమైన కార్యక్రమానికి శ్రీధరన్న శ్రీకారం చుట్టడం నెల్లూరురూరల్ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజుగా స్రవంతి అన్నారు.ఈ 339 అభివృద్ధి కార్యక్రమాల్లో తాము పాలుపంచుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. నెల్లూరు రూరల్ ప్రజలకు శ్రీధరన్న ఎమ్మెల్యేగా వుండడం అదృష్టంగా మేయర్ అన్నారు.నెల్లూరు రూరల్ శాసనసభ్యులు శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్,యువనేత నారా లోకేష్,మంత్రి నారాయణ,ఎంపీ వేమిరెడ్డితో సంపూర్ణ సహకారంతోనే ఈ అభివృద్ధి పనులు పూర్తయినట్లు చెప్పారు.339 అభివృద్ధి పనులను భారత్ సింధూర్ యుద్ధవీరులకు అంకితం చేస్తున్నట్లు శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు. త్వరలోనే మన రాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ పేరుతో నెల్లూరు రూరల్‌లో ఒక డివిజన్‌లో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.నెల్లూరు రూరల్ ప్రజలకు సేవ చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు శ్రీధర్‌రెడ్డి చెప్పారు.కొండాయపాలెం, బీవీ నగర్ అండర్‌బ్రిడ్జిలు,మెడికవర్ ఆసుపత్రి వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణాలను సహకారం అందించాలని ఎంపీ వేమిరెడ్డి,మంత్రి నారాయణ,ఎమ్మెల్సీ బీద రవిచంద్రను శ్రీధర్‌రెడ్డి కోరారు.నెల్లూరు రూరల్ పరిధిలోని 18 గ్రామాల్లో 3 ఫేజ్ కరెంటు పనుల కోసం 24 కోట్లు మంజూరయ్యాయని,త్వరలోనే పనులు మొదలవుతాయని చెప్పారు.ఈ అభివృద్ధి పనుల ప్రారంభోత్సం సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా తనను అభినందిస్తూ సందేశం పంపడం చాలా సంతోషం కలిగించిందని, ఈ నాలుగేళ్లు మరింత ఉత్సాహంగా పనిచేయడానికి ఈ మెసెజ్ తనకు ఒక బూస్టప్‌గా పనిచేస్తుందని శ్రీధర్‌రెడ్డి అన్నారు.సీఎం స్ఫూర్తితో నెల్లూరు రూరల్ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అరవ శాంతి, మాజీ మేయర్ భానుశ్రీ, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి యువనేత అడపా రాఘవ జన్మదిన వేడుకలు



**దెందులూరు మే 15 నవభూమి** :తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పెదవేగి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, దెందులూరు తెలుగు యువత అధ్యక్షులు. ఆర్కే బోర్వెల్స్ అధినేత ఏనుగు రామకృష్ణ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత కూచిపూడి గ్రామానికి చెందిన అడపా రాఘవ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కేక్ కట్ చేసి ఆడప రాఘవకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి సభ్యులు అడపా రాఘవకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర గవర్నర్ పర్యటన కోసం పక్కాగా ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం, మే 15 : నవభూమి** :రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అనంతపురం జిల్లా పర్యటన కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటన సందర్భంగా గురువారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో నిర్వహించే స్నాతకోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారని, రాష్ట్ర గవర్నర్ పర్యటనకు సంబంధించి ఆర్.అండ్.బి అతిథి గృహంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అతిథి గృహం పరిశుభ్రంగా, చూసేందుకు అందంగా ఉండాలని, మెయింటెనెన్స్ బాగుండాలని, సోఫాలు, ఫర్నిచర్, ఏసిలు మరమ్మతులు చేయాలని, నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డిఓ కేశవ నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, ఆర్.అండ్.బి డిఈ కాటమయ్య, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిఎస్ఓ ముని ప్రసాద్, తహసీల్దార్లు హరిప్రసాద్, బ్రహ్మయ్య, రియాజ్ భాష, ఆర్ఐ సందీప్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోమవరపాడు గ్రామంలో జరుగుతున్న కోకో రైతుల నిరసన దీక్ష



**దెందులూరు మే 15 నవభూమి** :"ఒక్కొక్క కంపెనీ ఒక్కొక్క ధరకు కోకో గింజలను కొంటూ రైతులను మోసం చేయడం తగదని, కోకో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా ఒక స్టాండర్డ్ కమిటీని నియమించాల్సిన అవసరం ఉందని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకరైతెలియజేశారు.లిదెందులూరు మండలం సోమవరపాడు గ్రామంలో జరుగుతున్న కోకో రైతుల నిరసన దీక్ష శిబిరంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారూ పాల్గొని తమ సంఘీభావాన్ని రైతులకు తెలియజేశారు. కోకో రైతులకు కూటమి ప్రభుత్వం తరఫున అన్ని విధాల అండగా ఉంటామని రైతులకు భరోసా ఇచ్చారు. కోకో రైతులకు అంతర్జాతీయ మార్కెట్ ధరలను అందించాలని ఒక్కొక్క కంపెనీ ఒక్కొక్క ధరకు కోకో గింజలను కొంటూ రైతులను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు. మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు గారు కూడా ఈ దీక్ష శిబిరంలో ఒక సాటి కోకో రైతుగా పాల్గొని నిరసన తెలుపడం ఎంతో అభినందనీయమని వారి ఆధ్వర్యంలో కంపెనీలు కూడా శాశ్వత పరిష్కార దిశకు చర్యలు చేపట్టేలానీ అన్నారు. కంపెనీలు రైతులకు సహకరించేలాగా వారి చర్యలు ఉండాలి అని, కొనుగోలు ధరల విషయాల్లో వ్యత్యాసాలు ప్రదర్శించి రైతలను ఇబ్బంది పెట్టే విధంగా కంపెనీలు చర్యలు చేయకూడదు అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు కంపెనీల ప్రతినిధులకు సూచించారు.

## కుటమి ప్రభుత్వం ప్రజలు సమస్యలపై తక్షణమే ఆదుకోవాలి: భారత రిపబ్లిక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డిబి లోక్ డిమాండ్



**ఉప్పలగుప్తం (నవభూమి)** ప్రభుత్వం నేరుగా ప్రతి గ్రామాలకు ఎండాకాలం దృష్టి పెట్టుకుని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, తీర ప్రాంతాలకు త్రాగునీరు, వాటర్ ట్యాంకులు ద్వారా సప్లయ్ చెయ్యాలని , ఎప్పటికప్పుడు, వృద్ధులకు వైద్యం అందించాలని, రాత్రి కోతలు అరికట్టాలని, గ్రామంలో పారిశుద్ధ్య శుభ్రతను పాటించాలని, ఉపాధి కూలీలు వేతనం పెంచాలని సమయం తగ్గించి మజ్జిగ తాగు నీరు అందించాలని, కుటమి ప్రభుత్వం, సూపర్ సిక్స్, పథకాలు, విఫలం అయ్యారని, ప్రజలు నడ్డి విరుస్తున్నారని అధిక ధరలతో రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని ఉప్పలగుప్తం గొల్లవిల్లి ఆటోరియంలో భారత రిపబ్లిక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డీబీ లోక్ లో ఆధ్వర్యంలో కార్యకర్త సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ప్రభుత్వం సమస్యలు వెంటనే ఆదుకోవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో ధోనిపాటి అశోక్ చక్రవర్తి, కొంకి వెంకట బాబ్జి, పందు రాజేష్, ధోనిపాటి గౌతం కుమార్, ధోనిపాటి రాంజి, ధోనిపాటి వెంకటేష్, ధోని పాటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

### షిరిడి సాయి ప్రేమ మందిరంలో

# ఘనంగా ఈడా చైర్మన్‌కి ఘన సత్కారం





**దెందులూరు మే 15 నవ భూమి** :ఏలూరు స్థానిక ఆదివారపు పేట లోని వేంచేసియున్న శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిరం వద్ద ఆలయ ధర్మకర్త ఇసుకపల్లి తాతారావు గారి ఆధ్వర్యంలో సాయి మహిళా భక్తుల సహకారంతో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఇసుకపల్లి తాతారావు మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో భక్తులకు,సంచారుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేశామని వేసవి తాపం తగ్గేంతవరకు నిరంతరం శుద్ధి చేసిన చల్లటి త్రాగునీరు నీరు,ప్రతి గురువారం మజ్జిగ చలివేంద్రం కొనసాగుతుందని దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.ఏలూరు డైనమిక్ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ఆశీస్సులతో ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ ఈడ చైర్మన్ గా ఎన్నికైన పెద్ది బోయిన వాణి వెంకట శివప్రసాద్ ని సాయి ప్రేమ మందిర్ సేవకుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ నేపథ్యంలో గురువారం ఈడా చైర్మన్ పెద్దిబోయిన వాణి వెంకట శివప్రసాద్ ఆలయ ప్రాంగణంలో అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పుర ప్రముఖులు,ఆలయానికి విచ్చేసిన భక్తులు నూతనంగా ఎన్నికైన ఇడా చైర్మన్ గారికి శుభాభినందనలు తెలుపుతూ ఆ షిరిడి సాయినాధుని,అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా సంపూర్ణంగా ఉండాలని కోరారు.ఈ సందర్భంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన వాణి వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ నన్ను ఇడా చైర్మన్ గా ఎంపిక చేసిన ఏలూరు డైనమిక్ ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య గారికి షిరిడి సాయి ప్రేమ మందిర్ వ్యవస్థాపకులు ఇసుకపల్లి తాతారావు గారికి నన్ను ఇంతలా నాపై ఆదరభిమానాలను కురిపించిన యావన్మంది ప్రజానీకానికి ముఖ్యంగా సాయి మహిళా సేవకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఆలయ అర్చకులు వీరితో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయానికి విచ్చేసిన భక్తులచే వారి గోత్రనామాలతో అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.



# డెంగ్యూవ్యాధి నివారణపై అవగాహన పెంచాలి




**అమలాపురం . మే 15.(నవభూమి ప్రతినిధి):**డెంగ్యూవ్యాధి నివారణపై ప్రజల లో అవగాహన కల్పించావలసి వుందని అంబెద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి అన్నారు.ప్రతి ఏడాది మే 16 న జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పుర స్కరించుకుని వ్యాధి నివారణపై అవగాహన కల్పించేందుకు, నివా రించే మార్గాలను తెలుపుతూ విస్తృత ప్రచారం గావించడం జరుగుతుందని ఆమే తెలిపారు. గురువా రం స్థానిక కలెక్టర్ కార్యాలయం నం దు ప్రచార బ్యానరును ఆమె ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధి నియం త్రణ, ఆరోగ్య కుటుంబ సంక్షే మ శాఖ సంయుక్త ఆదేశాల మేరకు జాతీయ డెంగ్యూ దినోత్స వాన్ని నిర్వహిం చాలన్నారు . డెంగ్యూ వ్యాధి దోమ ల ద్వారా సంక్రమించే వైరల్ వ్యాధి అని దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పెం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు మూడు పద్ధతులను పాటించి డెంగ్యూను నివారించాలన్నారు. పరి శుభ్రతను పాటిస్తూ ఇంటి చుట్టుపక్కల దోమల ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నాయేమో పరిశీలించి జాగ్రత్తలు పాటించాలన్నారు. డెంగ్యూ జ్వరం వ్యాప్తిని ఎదుర్కోవడానికి నియంత్రిం చడానికి నిరంతర ప్రయ త్నాలను ప్రభుత్వాలు చేపట్టాయన్నారు డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎం దుర్గారావు దొర మాట్లాడుతూ డెంగ్యూ దోమల ద్వారా సంక్రమించే వైరల్ గురించి అవగాహన కల్పించడానికి నివారణ, విద్య, ముందస్తు జోక్య వ్యూహాల ద్వారా సమిష్టి చర్యను ప్రోత్సహించ దానికి ఈ దినో త్సవాన్ని అంక ితం చేయ డమైనద న్నారు డెంగ్యూ జ్వరం వ్యాప్తిని నియంత్రించ దానికి చేస్తున్న నిరంతర ప్రయ త్నాలు అవగాహన కల్పించడానికి నివారణ, ముందస్తు జోక్య వ్యూహా ల ద్వారా సమిష్టి చర్యను ప్రోత్సహించడానికి వైద్య సంసిద్ధతకు కీలకమైన వేదికగా నిలుస్తుందన్నా రు. ప్రాణాంతక వ్యాప్తిని నివారిం చడానిక పౌర సంస్థలను సమీకరించి, వ్యాధికి వ్యతి రేకంగా నివారణ పద్ధతులపై పౌరులలో సంసిద్ధతను మెరుగుపరచడానికి అప్ర మత్తతను ప్రోత్సహించడానికి ఇదొక ప్రయత్న మన్నారు. ప్రమాదకరమైన డెంగ్యూ నుండి రక్షణ పొందేందుకు. డెంగ్యూ గురించి అవగాహన పెంచడానికి అంకితమైన ఈ దినోత్సవం రోజున వ్యాధి నిఘా కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని ఇవ్వాలని గుర్తింపు విషయంలో అనుసరించాల్సిన లక్ష ణాలు, కారణాలపై ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఎన్ వెంకటేశ్వరరావు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 19న మండల ఉపాధ్యక్షుని ఎన్నిక



**మాడుగుల మే 15 నవభూమి:** మాడుగుల : మండల పరిషత్ ఉపాధ్యక్షుని ఎన్నిక ఈ నెల 19 న నిరచిస్తునట్లు ఎంపిడిఓ కె.అప్పారావు గురువారం తెలిపారు. వైస్ ఎంపీపీ గా ఇప్పటివరకు బాధ్యతలు చేపట్టిన టీవీ రాజారాం ఎంపీపీగా బాధ్యతలు చేపట్టడం తో ఉపాధ్యక్షుని పదవి ఖాళీగా ఉండడంతో ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓకె. అప్పారావు చెప్పారు.కాబట్టి మండలం లోని ఎంపీటీసీ సభ్యులందరూ ఈ నెల 19 వ తేదీ ఉదయం 10 గంటలకు విధిగా మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ఉపాధ్యక్షుని ఎన్నిక కు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## డెంగ్యూపై వ్యాధి అవగాహన- బ్యానర్, గోడపత్రిక ఆవిష్కరణ

**డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించండి .జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి :డాక్టర్ ఈ బి దేవి**



**అనంతపురం మే 15 నవభూమి** జాతీయ డెంగ్యూ దినోత్సవం మే 16 పురస్కరించుకొని ఈరోజు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ,జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు బ్యానర్ , గోడ పత్రికను ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ మలేరియా విభాగం లో పనిచేయుచున్న సబ్ యూనిట్ ఆఫీసర్లు,సూపర్వైజర్లు, పీహెచ్సీల సిబ్బంది ఈ వర్షాకాల సీజన్ ప్రారంభానికి ముందే ముందస్తు జాగ్రత్తలు చేపట్టి డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించి డెంగ్యూ వ్యాధిని కట్టడి చేయాలని సూచించారు. మలేరియా విభాగాధిపతి ఓబులు మాట్లాడుతూ లోలయింగ్ ప్రాంతాలను గుర్తించి లార్వాలను నాశనం చేయడం, దోమల ఉత్పత్తిని తగ్గించడం, ఫ్రైడే డ్రై డే,వెక్టార్ కంట్రోల్ హైజిన్ కార్యక్రమాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లడం ద్వారా డెంగీ వ్యాధి ప్రబలకుండా చేయవచ్చునని తెలియజేశారు. రేపు మే 16 జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల యందు అవగాహన కార్యక్రమాలు చేపట్టి డెంగ్యూ వ్యాధిని గురించి వివరించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పి.యుగంధర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నారాయణస్వామి,డాక్టర్ విష్ణుమూర్తి,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్, ఆఫీసు సూపరిండెండెంట్ శ్రీలత, సబ్ యూనిట్ అధికారి మద్దయ్య,సూపర్వైజర్లు నూరు బాషా, శ్రీధర్ మూర్తి,రమేష్, లోకేశ్వర్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

## చంద్రంపాలెం వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి

**విశాఖపట్నం-నవభూమి :**మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) జోన్-2 ఆరో వార్డు పరిధి లోని చంద్రపాలెం ఉన్నత పాఠశాల వద్ద జాతీయ రహదారిపై రూ.3.23 కోట్లతో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి (ఎఫ్‌వోబీ) నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన ఆమోదం తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర మునిసిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. చంద్రపాలెం ఉన్నత పాఠశాలలో వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరితోపాటు మధురవాడ పరిసర ప్రాంతాలకు చెందిన వారంతా చంద్రంపాలెం వద్ద జాతీయ రహదారిని దాటుకుని ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తుంటారు. దీనివల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో చంద్రంపాలెం ఉన్నత పాఠశాల వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని ఎప్పటినుంచో ప్రతిపాదన ఉంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సాధారణ ఎన్నికలకు ముందు అప్పటి ప్రజాప్రతినిధులు ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హడావుడిగా శంకుస్థాపన కూడా చేశారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిపాలన ఆమోదం రాకపోవడంతో ఆ పనులు చేపట్టకుండా వదిలేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రంపాలెంలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకతను స్థానిక ప్రజాప్రతినిధులు సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ఎఫ్‌వోబీ అవసరం ఎంతైనా ఉందని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం రూ.3.23 కోట్లతో పనులను ప్రారంభించేందుకు పరిపాలన ఆమోదం తెలిపింది. దీంతో చంద్రంపాలెం పాఠశాల వద్ద ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కల త్వరలో నెరవేరబోతుందని మధురవాడ పరిసర ప్రాంతాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## మున్సిపల్ సిబ్బంది సమస్యలు పరిష్కారం కోరుతూ నెరవేదిక సమ్మె



**అమలాపురం. మే15.( నవభూమి ప్రతినిధి):**రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అమలాపురం లో గురువారం నిరవధిక సమ్మె ప్రారంభించారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఉదయం నుండి విధులు బహిష్కరించి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ కార్యాలయ సిబ్బంది వాల్ ఆపరేటర్స్ పంప్ ఆపరేటర్స్ స్ట్రీట్ లైటింగ్ ఆపరేటర్లు పూర్తిస్థాయి సమ్మెకు సన్నద్ధమయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ ఇంజనీరింగ్ కార్మికుల గౌరవాధ్యక్షుడు యం దుర్గ అర్జున రావు యూనియన్ అధ్యక్షులు దంగేటి షణ్ముఖ రావు ,ప్రధాన కార్యదర్శి యెరుబండి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు టెక్నికల్, నాన్ టెక్నికల్ గా పెంచి ఇవ్వాలని సీనియర్టి ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలని, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, రిటర్మెంట్ వయసు 60 నుండి 62 కు పెంచాలి, హెచ్ఛ్ ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేసారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ ఉపాధ్యక్షులు నాగరపు శ్రీనివాస్ సభ్యులు చిక్కాల తిరుమల వెంకట కుమార్ ,యం మధు ,డి కృష్ణ,బోనం రమేష్,గంటి రమేష్,ఆర్ నాగేశ్వరరావు ,నరేష్ ,వల్లి ,శంకర్ ,. సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి ఇల్లు దగ్ధం



**అమలాపురం . మే15. నవభూమి** :డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అల్లవరం వద్ద తూర్పులంక గ్రామంలో గురువారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి పిడుగుపడి ఒక ఇల్లు దగ్ధమయింది. పిడుగుప డినప్పుడు ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాధం తప్పింది పెను ప్రమాదంలో గృహం పూర్తిగా కాలి బూడిదయింది.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మొక్కల పెంపకానికి ప్రాధాన్యం కల్పించండి

### కమిషనర్ వై.ఓ నందన్




**నెల్లూరు,మే 15,(నవభూమి)::**రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న “స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర” కార్యక్రమంలో భాగంగా “బీట్ ది హీట్” అంశంపై ఈనెల 17వ తేదీ శనివారం నాడు జరిగే కార్యక్రమాలలో మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యం కల్పించాలని కమిషనర్ వై.ఓ నందన్ అధికారులను ఆదేశించారు.”స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర” కార్యక్రమ నిర్వహణపై నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం,పట్టణ ప్రణాళిక విభాగం, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని టిట్కో గృహ సముదాయాల ప్రాంగణాలు, మురుగునీటి శుద్ధి కేంద్రాల వద్ద మొక్కల పెంపకాన్ని చేపట్టి,సంరక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు పాల్గొననున్నారని,అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు,ఈఈలు శేషగిరి రావు,రహంతు జానీ, శ్రీనివాసులు,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, డిప్యూటీ డైరెక్టర్ మాధురి,డిఈలు,ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 17న నగరంలో తిరంగా ర్యాలీ.. హాజరుకానున్న మంత్రి నారా లోకేష్

### ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో తిరంగా ర్యాలీ

### కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు



**అనంతపురం మే 15 నవభూమి** :ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 17వ తేదీన నగరంలో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. 17వ తేదీ ఉదయం 7.30 గంటలకు ఈ ర్యాలీ ప్రారంభమవుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ నుండి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు జరగనుందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వ పటిమ, సాయుధ దళాల పరాక్రమాన్ని ప్రజలకు వివరించేలా ఇది కొనసాగనుందన్నారు. మన దేశ సమైక్యతను అలాగే ఆర్మీకి మన మద్దతు తెలిపే విధంగా ఈ ర్యాలీలో కూటమి పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, మాజీ సైనికులతో పాటు అన్ని వర్గాల వారు హాజరుకావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

### ఆక్రమణలకు గురై డ్రైనేజీలుగా

# తలపిస్తున్న పంట కాలవలు

◆ కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్‌గా పంట కాలువలు ◆ త్రాగు నీటి పథకాలకు ఈనీరే మళ్లింపు ◆ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

**అమలాపురం. మే17.( నవభూమి ప్రతినిధి.):**రాజోలు పి గన్నవరం నియోజకవర్గాలలో ప్రధాన పంట కాలవలు ముంపునీటి డ్రైన్లు గా తలపిస్తూ కాలుష్య కారాకారంగా మారాయి పంట కాలవలలో ఎక్కడ చూసినా ముంపు నీరే తాండవిస్తుంది పి గన్నవరం ప్రధాన పంట కాలవ నుంచి ముఖ్యంగా నాగుల లంకలో విరబడిన ప్రధాన పంట కాలువ నీటిని పాశర్లపూడి లోని కొమరాడ రక్షిత మంచినీటి ప్రాజెక్టుకు మళ్లిస్తున్నారు ఈ కాలువ పొడవున పలు గృహాలు నుంచి డ్రైన్ల నీటిని లెట్రిన్ గొట్టాలు పంట కాలవలోకి ఏర్పాటు చేశారు వీటిపై స్థానికులు రైతులు గత పదిఏళ్ల నుంచి ప్రజా ప్రతినిధులకు అధికారులకు ర్యాదులు చేసిన ఫలితం శూన్యం మొగలుకుదురు ప్రధాన పంట కాలవ పరిస్థితి కూడా ఇదే పరిస్థితి దీనితో పాటు ప్రధానంగా. మరీ ఘోరంగా మామిడికుదురు మండల కేంద్రమైన మామిడికుదురు నగరము పెదపట్నం కొర్లకుంట గ్రామాలలోని పంట కాలువలు లోకి మురుగునీటిని మళ్లిస్తూ వాటిని కలుషితం చేస్తూ ఉన్నారు దీనికి తోడు పంట కాలవలు ఆక్రమించేసి రైతు పంట కాలువ గట్టు మీద నడవడానికి కూడా వీలు లేకుండా ఉంది ఈ కాలువల్లోకి పలు గృహాల నుంచి ముంపు నీటి తూరలను నేరుగా భూగర్భం ద్వారా పంట కాలవ లోకి ఏర్పాటు చేశారు దీనితో పంట కాలువ నీరు పూర్తిగా కలుషితమవు తుంది కాలువ నీరు పలు త్రాగునీటి ప్రాజెక్టుకు సరఫరా చేస్తున్నారు ఈ ముంపు నీరు డ్రెయిన్ నీటితో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు ప్రతి వేసవికాలంలో 10 ఏళ్ల నుంచి అధికారులకు ప్రజాప్రతినిధులకు నీటి సంఘాల నాయకులకు మొరపెట్టుకున్న. ఫోటో ఫోజులు ఇచ్చారే తప్ప ఫలితం శూన్యమేనని ఇప్పటికైనా. ఈ కూటమి ప్రభుత్వంలో విద్యావంతుడైన ఒక ఐఏఎస్ అధికారి అన్ని రంగాలలో ప్రజల సమస్యల పట్ల అవగాహన ఉన్న నూతనంగా ప్రజలచే ఎన్నుకోబడిన . శాసనసభ్యులు వారు దేవ వరప్రసాద్ స్పందించి పంట కాలువలు ఆక్రమణకు గురై పంట కాలువలో ఏర్పాటు చేసిన మురుగునీటి తూరలను తొలగించి కాలువలలో చెత్త వేయకుండా చర్యలు తీసుకుని ప్రజా ఆ రోగ్యని మెరుగుపరిచే దిశగా కార్యచరణ చేపట్టాలని మామిడికుదురు రైతులు ఆయా గ్రామాల ప్రజలు ముక్తకంఠముతో కోరుచున్నారు.



### మత్స్యకారుల విద్యార్థులందరూ కష్టపడి చదవాలి..

# ఉన్నత స్థాయికి ఎదగాలి

ఎమ్మెల్సీ బీద రవిచంద్ర





**నెల్లూరు,మే 15,(నవభూమి)::** సమయం చాలా విలువందని.. సమయాన్ని వృధా చేసుకోకుండా మత్స్యకారుల విద్యార్థులందరూ కష్టపడి చదివి.. ఉన్నత స్థాయికి ఎదగాలని శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర పేర్కొన్నారు.శ్రీ లక్ష్మీ గణపతి సీ ఫుడ్స్ నెల్లూరు భత్తాని శ్రీనివాసులు ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్ కళ్యాణ మండపంలో శ్రీగంగా సరస్వతి పురస్కారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీగంగా సరస్వతి పురస్కారము కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు బీదా రవిచంద్రకు శాలువాలతో,పూలమాలతో ఘనంగా సత్కరించి.. పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం మత్స్యకారుల విద్యార్థులు పదవ తరగతిలో 500పైగా మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు గోడ గడియారం, మెమొటోలను అందజేసి.. అలాగే 575పైగా మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు 5000 రూపాయలు ప్రోత్సాహక నగదు అందజేసి.. విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు బీదా రవిచంద్ర మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మత్స్యకారుల విద్యార్థులు పదవ తరగతిలో 500పైగా మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు శ్రీగంగా సరస్వతి పుష్కారము కార్యక్రమాన్ని నిర్వహించిన భత్తాని శ్రీనివాసులకు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం భత్తాని శ్రీనివాసులు మాట్లాడుతూ మత్స్యకారుల విద్యార్థులు పదోవ తరగతిలో 500పైగా మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు శ్రీగంగా సరస్వతి పురస్కారము అవార్డులు అందించడానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం భత్తాని శ్రీనివాసులుకి పలువురు మత్స్యకారుల నాయకులు శాలవాలతో ఘనంగా సత్కరించి.. పుష్పగుచ్చం అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆఫ్కాఫ్ చైర్మెన్ కొండూరు పోలిశెట్టి,ప్రముఖ జర్నలిస్ట్ జనార్దన్,ప్రముఖ న్యాయవాది జయలక్ష్మి,మహిళా జిల్లా అధ్యక్షురాలు కోమారి విజయమ్మ, మత్స్యకార టీడీపీ నేతలు వేణుగోపాల్,శివాజీ, దొడ్డపనేని రాజ,అధ్యాపకులు సుధాకర్,మత్స్య కళాశాల అధినేత విజయరత్నం,కంజి నరసయ్య, ఫిష్ కాన్ ఏపీ డైరెక్టర్ ప్రళయకావేరి వేణుగోపాల్, కొండూరు మాధవ్,ఉమ్మడి నెల్లూరు జిల్లా మత్స్యకారుల విద్యార్థిని,విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.





### నీటి పారుదల శాఖలోని ఆపరేషన్ ,

# నిర్వహణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** నీటి పారుదల శాఖలోని ఆపరేషన్ , నిర్వహణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీక్షణ సమావేశ మందిరంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని బాపట్ల, వేమూరు,రేపల్లె, పర్చూరు, చీరాల నియోజకవర్గాలలో నీటిపారుదుల శాఖకు ఆపరేషన్ మరియు నిర్వహణ కింద మొత్తం 454 పనులకు 12 కోట్ల 59.93 లక్షలు నిధులను క్యాబినెట్ ఆమోదం పొందిందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. త్రాగునీటికి సంబంధించి ఈనెల 10వ తేదీన నీటిని నిలుపుదల చేసినందున, కాలువల్లో నీళ్లు లేక పొడిగా ఉంటుందని, వాటికీ మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మాన్సూన్ వర్షాలు ముందుగా వచ్చే పరిస్థితి ఉన్నందున ఆపనులను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని, ఆ పనులు అద్దం వలె ఉండాలని ఆయన అన్నారు. పనులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ, వాటి యొక్క పురోగతిని తెలియజేయాలని ఆయన అన్నారు. కరకట్టలు జిల్లాలో ఏ కిలోమీటర్ నుండి మొదలై సముద్రంలో కలిసె వరకు ప్రతి రెండు కిలోమీటర్లకి ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ చొప్పున, వారిపై పర్యవేక్షణకు ఏ ఈ లను నియమించాలని ఆయన అధికారులకు సూచించారు. వారి యొక్క వివరాలను నివేదిక రూపంలో తెలియజేయాలని ఆయన తెలిపారు. కరకట్టలను పరిశీలిస్తూ, ఎక్కడైనా పనులు అవసరమైన, వాటిని పూర్తిచేసి కరకట్టలకు గండి పడకుండా చూడాలన్నారు. కరకట్లకు ఏ కిలోమీటర్ వద్దనైనా గండిపడిన, అక్కడ విధులు నిర్వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన మరమ్మత్తుల పనులు పూర్తి అయిన తర్వాత ఆ పనులు పర్యవేక్షణకు ఒక కమిటీని నియమిస్తామని, వారే స్వయంగా ఆ పనులను తనిఖీ చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పనులలో ఎక్కడైనా నాణ్యతా లోపాలు గమనించిన ఎడల సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోబడతాయని ఆయన అన్నారు. పి జి ఆర్ ఎస్ లో రైతుల నుండి కాలువలపై వివిధ రకాల ఫిర్యాదులు వస్తున్నాయని, కాలువలకు గండ్లు పడి కాలువలో నీరు పంటపొలాల్లోకి వస్తున్నాయని, దాని వలన వారు చాలా ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. పేద రైతును కాపాడాల్సిన బాధ్యత నీటిపారుల శాఖ అధికారులపై ఉందని ఆయన అన్నారు. సెప్టెంబర్ 24 మాసంలో కేటాయించిన పనులు యొక్క పురోగతిపై ఆయన ఆరా తీశారు. కేటాయించిన పనులను పూర్తి చేయకపోవుటలో ఆయన అసంతృప్తి వ్యక్తపరిచారు. మొత్తం పనులను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని అన్నారు. పూర్తిచేయని అధికారులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. నల్లమడ డ్రైన్ ల్యాండ్ ఎక్విజిషన్ సంబంధించి నిధుల కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని బాపట్ల,రెవెన్యూ డివిజన్ అధికారిని ఆయన ఆదేశించారు. బాపట్లకు నీటి సరఫరా, నిల్వల పై ఆయన బాపట్ల, మున్సిపల్ కమిషనర్ ను ఆరా తీశారు. బాపట్ల సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో నీటినిలువల పెంపుపై నివేదిక తయారు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, నీటిపారుదల శాఖ ఎస్.ఇ పి వెంకటరత్నం, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,చీరాల డ్రైనేజీ ఈ ఈ మురళీకృష్ణ, రేపల్లె డ్రైనేజీ ఈ ఈ ఎం. ప్రేమ్ కుమార్, నీటిపారుదల మరియు డ్రైనేజీ శాఖలకు సంబంధించిన ఏఈలు, డి ఇ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ చిల్లూరుకు జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన వైసిపి నాయకులు



**ఆత్మకూరు నవభూమి మే 15 :**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి, జిల్లా బీసీ నాయకులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య కు ఆ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆత్మకూరులోని ఆయన నివాసంలో డాక్టర్ ను కలిసిన వైసిపి నాయకులు బంక వెంకటేశ్వర్ రెడ్డి ,జనార్ధన్, మహిమలూరు శ్రీనివాసులు కలిశారు. శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో పూలమాలతో సత్కరించారు. అదేవిధంగా నియోజకవర్గంలోనీ ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సార్వత్రిక సమ్మెకు మద్దతు



**దెందులూరు మే15 నవభూమి:**జరగబోయే దేశవ్యాప్త స్వార్వత్రిక సమ్మెకు. హేలాపురి ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్లు శ్రీనివాసరావు తెలిపారు.గురువారం స్థానికంగా సమావేశం జరిగింది ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం తీసుకున్న నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని. డిమాండ్ చేశారు.మల్టీ నేషనల్ కంపెనీలకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టే ఆలోచనలు విరమించుకోవాలని కోరారు. ఈనెల 20న జరిగే ఆ దేశవ్యాప్త సమ్మెలో తాము పాల్గొంటున్నామని అన్నారు.ఆంధ్రప్రదేశ్లో భవన నిర్మాణ కార్మిక బోర్డును పునరుద్ధరించాలని 40 లక్షల మంది ఉన్న కార్మికులకు న్యాయం చేయాలని. విజ్ఞప్తి చేశారు సుమారు నాలుగు లక్షల మంది ఎలక్ట్రికల్ వర్కర్లు కూడా న్యాయం జరగాలని దేశ వ్యాప్త సమ్మెకు మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశంలో యూనియన్ప్రధాన కార్యదర్శి బొజ్జ రామకృష్ణ గౌరవాధ్యక్షులు మై చర్ల శంకర్రావు సెక్రెటరీ. బత్తిన శ్రీనివాసరావు. ఆర్గనైజర్ సెక్రెటరీ ఉమా సాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలి

### ఎంపి హరీష్ మాధురి



**అమలాపురం. మే15. నవభూమి** :అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మరో లక్ష మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కలసి వినతి పత్రంతో అమలాపురం ఎంపి జి హరీష్ మాధురి కోరారు.రైతుల పక్షపాతి అయిన కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలిచేందుకు కోనసీమ జిల్లా నుండి మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని విజయవాడ లోని మంత్రి కార్యాలయంలో మనోహర్ తో హరీష్ భేటీ అయ్యి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ రబీ సీజన్లో 1.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఇటీవల కాకినాడలో జరిగిన సమావేశంలో మంత్రి నాదెండ్లను కలిసిన జిల్లా ఎమ్మెల్యేల కోరిక మేరకు మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అంగీకరించిన విషయం తెలిసిందేనని చెప్పారు.కానీ రైతుల వద్ద ఇంకా ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని కావునా కోనసీమ జిల్లాలో మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించాలని మంత్రిని కోరినట్లు చెప్పారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందించారని హరీష్ తెలిపారు.రైతుల నుంచి మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసిన 24 గంటల లోపే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అని హరీష్ వివరించారు.

## ఘనంగా మాజీ కౌన్సిలర్ వర్ధంతి వేడుకలు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ చేజర్ల కోటేశ్వరమ్మ మూడో వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి స్థానిక రైల్వే స్టేషన్ వద్ద కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విగ్రహం ని కి ప్రముఖులు పూలమాల వేసిన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ నరాల శెట్టి ప్రకాష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో నాలుగైదు సార్లు గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలు ఉన్నారు కానీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కౌన్సిలర్ గా వరుసగా నాలుగు సార్లు విజయం సాధించిన చేజర్ల కోటేశ్వరమ్మ తప్ప మరి ఎవరూ లేరని వారు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు మూడో వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు పక్కనే ఉన్న చంద్రకళ పార్కు కు వచ్చే పురప్రజల కూర్చోవడం కోసం బెంచీలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు మందపాటి ఆంధ్రయ, కళ్ళం హరినాద్ రెడ్డి, విన్నకోట సురేష్, పల్లం సరోజిని, కూచిపూడి ఝాన్సీ,కారుమూరి అంజనేష్, కూచిపూడి శ్యాంసుందర్, అల్లం గోపికృష్ణ, కాగిత దిలీప్, ఐనంపూడి శాలెం రాజ్ , అదే వంశీ, కోటికలపూడి సురేష్, ఇంటూరు వంశీ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# రూ.8,500 కోట్లతో ఇంటింటికీ కుళాయి



**నెల్లూరు-నవభూమి:** అమృత్ పథకం ద్వారా రూ.8,500 కోట్ల ఖర్చు చేసి రాష్ట్రంలో ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి అందించనున్నట్లు పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. గురువారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ. 41 కోట్లతో 60 రోజుల్లో నిర్మించిన 339 అభివృద్ధి పనులను ఏకకాలంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం, మంత్రి నారాయణ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్కుల అభివృద్ధితో రాష్ట్రానికి పరిశ్రమలు విరివిగా వస్తున్నాయని, ఫలితంగా యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. త్వరలో సీఎఫ్ఎంఎస్‌లో గ్రీన్ చానల్ ద్వారా మున్సిపాలిటీల్లోని నిధులు ఎక్కడికక్కడే ఖర్చు చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మేయర్ స్రవంతి, నాయకులు గిరిధర్‌రెడ్డి, మాజీ మేయర్ భానుశ్రీ పాల్గొన్నారు.

# పార్టీ అండగా ఉంటుంది



**వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించిన లోకేశ్**

**ఒంగోలు-నవభూమి:** ఇటీవల దారుణ హత్యకు గురైన టీడీపీ నేత ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ గురువారం పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉదయం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం చదలవాడ చేరుకున్న లోకేశ్.. అక్కడి నుంచి రోడ్డు మార్గాన వీరయ్య స్వగ్రామం అమ్మనబ్రోలు వెళ్లారు. వీరయ్యకు నివాళులర్పించి, ఆయన భార్య, కుమారుడు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. 'వీరయ్య దారుణ హత్య తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. హత్యకు పాల్పడిన వారిని పోలీసులు అరెస్టు చేసి, లోతుగా దర్యాప్తు చేస్తున్నారు' అని చెప్పిన లోకేశ్.. యువగళంలో తనతోపాటు కలిసి వీరయ్య నడిచారని గుర్తుచేసుకున్నారు. కాగా లోకేశ్ రాక నేపథ్యంలో టీడీపీ శ్రేణులు, వీరయ్య అభిమానులు భారీగా తరలివచ్చారు. వీరయ్య హత్యలో అసలు దోషులు తప్పించుకున్నారని, వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు.

# పిడుగులు.. ఈదురుగాలులతో వర్షాలు

**నేడు పలు జిల్లాల్లో భారీ వానలు**



**విశాఖపట్నం-నవభూమి:** ఉత్తర తమిళనాడుకు ఆనుకొని నైరుతి బంగాళాఖాతం, ఉత్తర కర్ణాటక పరిసరాల్లో వేర్వేరుగా ఉపరితల ఆవర్తనాలు కొనసాగుతున్నాయి. ఇంకా ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉన్న ఆవర్తనం ప్రభావంతో సముద్రం నుంచి తేమగాలులు భూ ఉపరితలంపైకి వీస్తున్నాయి. వీటన్నింటి ప్రభావంతో గురువారం రాష్ట్రంలో పలుచోట్ల పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. కోనసీమ జిల్లా అమలాపురం, ఏలూరు జిల్లా నిడమర్రులో 54, కాకినాడ జిల్లా కాజులూరులో 42, అనకాపల్లి జిల్లా పాతవలసలో 41, కాకినాడ జిల్లా కరపలో 32.2, పిఠాపురంలో 31.7, అల్లూరి జిల్లా దళపతిగూడలో 31.5 మిల్లీమీటర్ల వాన పడింది. కాగా, వాయవ్య భారతం నుంచి వీచే పొడిగాలులతో కోస్తాలో పలుచోట్ల వడగాడ్పులు వీయడంతో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. మధ్యాహ్నం వరకు వడగాడ్పులు, ఉక్కపోత కొనసాగాయి. బాపట్ల జిల్లా ఇంకొల్లులో 42.6, పల్నాడు జిల్లా వినుకొండ, నెల్లూరు జిల్లా దగదర్తిలో 42.5, ఎన్టీఆర్ జిల్లా ముచ్చినపల్లిలో 41.9, ప్రకాశం జిల్లా వేమవరంలో 41.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం రాయలసీమలో అనేకచోట్ల, కోస్తాలో ఎక్కువ ప్రాంతాల్లో పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఎండ తీవ్రత, ఉక్కపోత కొనసాగుతాయని పేర్కొంది.

# దోపిడీకే మద్యం నగదు లావాదేవీలు

**వైసీపీని నిలదీసిన ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర**

**జగన్ పత్రిక అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఆగ్రహం**



**అమరావతి-నవభూమి:** 'వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులు లేకుండా చేసి, రూ.99,413.5 కోట్ల మేర లావాదేవీలను నగదు రూపంలో ఎందుకు చేశారో వైసీపీ నేతలు సమాధానం చెప్పగలరా?' అని ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ నేతల అరాచకాలు నేడు ఒక్కొక్కటిగా సిట్ విచారణలో బయటకొస్తుంటే ఓర్వలేని జగన్ విషపత్రిక అబద్ధాలను ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. వేల కోట్లు దోచుకొని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి.. ఇప్పుడు విచారణ ఎదుర్కొంటున్న వ్యక్తులను టీడీపీకి ముడిపెట్టాలని వైసీపీ చూడటం సిగ్గుచేటన్నారు. 'మద్యం కుంభకోణంలో విచారణ ఎదుర్కొంటున్న విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి, గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి.. వీరంతా టీడీపీ నాయకులా..? 2019 వరకు వీరిలో ఎవరికైనా మద్యం వ్యాపారాలతో సంబంధాలు ఉన్నాయా?' అని రవీంద్ర ప్రశ్నించారు. వైసీపీ అధికారంలోకి రాగానే వీరు మద్యం వ్యాపారంలోకొచ్చి దోపిడీకి తెరదీశారన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి వైసీపీ పెద్దలు తమ జేబులు నింపుకొన్నారని అన్నారు. వైసీపీ హయాంలో మద్యం షాపులు తగ్గించినట్లు సిగ్గు లేని రాతలు రాస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2020 నాటికి 2,934 దుకాణాలు ఉంటే, 2024లో వైసీపీ దిగిపోయే నాటికి 3,396కు పెంచారని పేర్కొన్నారు. 2019-24 మధ్య కేవలం 43 బ్రాండ్లకు మాత్రమే ఆర్డర్లు ఇచ్చారని, అవన్నీ వైసీపీ నేతల సొంత బ్రాండ్లేనన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు 300 బ్రాండ్లకు ఆర్డర్లు ఇస్తోందని తెలిపారు. '2019లో వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి మద్యం ఆదాయ విషయంలో తెలంగాణకు, మనకు వ్యత్యాసం రూ.4,186 కోట్లు మాత్రమే. మీరు అధికారం నుంచి దిగిపోయే నాటికి ఇది రూ.42762 కోట్లకు చేరుకుంది. ఈ ఆదాయం అంతా ఏమైంది' అని వైసీపీ నేతలను నిలదీశారు.

## దెందులూరు రామదండు ఆధ్వర్యంలో

# సర్ ఆర్థర్ కాటన్ 223వ జయంతి





**దెందులూరు-నవభూమి:** ఆంధ్రప్రదేశ్ ప్రజలు రైతులు చాలా మంచివారని వారికి మంచి చేస్తే చెడ్డవారిని సైతం గుండెల్లో పెట్టుకుంటారని అందుకే రైతులు కోసం దవలేశ్వరం ప్రాజెక్టు కట్టించిన సర్ ఆర్థర్ కాటన్ దొర ను రైతులు ఇప్పటికి కూడా దేవుని లా కొలుస్తూన్నారని తణుకు ప్రగతి విద్యా సంస్థల చైర్మన్ మోటపర్తి రాజా .సుగిశెట్టి నూకరాజు అన్నారు. కాటన్ దొర జయంతి పురస్కరించుకుని లైబ్రరీ సెంటర్ వద్ద బత్తిన వెంకటేశ్వరరావు (వెంకన్న) ఏర్పాటుచేసిన కాటన్ విగ్రహం వద్ద ఈరోజు కాటన్ 223వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాసంస్థల అధిపతి మొటపర్తి రాజా కాటన్ గారిని పుష్ప మాల వేసి నివాళులర్పించారు.. సిపిఎం నాయకులు బలగం అప్పారావు , వెంకటాద్రి మాస్టారు,సుగ్గిశెట్టి పిచ్చేశ్వరవు, నందమూరి వెంకటరత్నం ,కొలుసు గణపతి, సంపంగి వేణుగోపాల తిలక్, దేవినేని తులసీదాసు, డాక్టర్ బాబు , తోట రమణయ్య, మటపత్తి శివాజీ , కొర్లిపర బ్రహ్మం, కొట్టగల రామారావు, సప్ప శ్రీనివాసు, విష్ణు, మేడిద ఉరుము, ప్రగల్లపాటి వెంకటేశ్వరరావు, బత్తిన శ్రీనివాసరావు ,బత్తిన తిరపతయ్య, మిరపల రాజేష్, బాలాజీ ,హేమంతు,నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొటపర్తి రాజా మాట్లాడుతూ అపర భగీరధుడు ఆంధ్రప్రదేశ్లో మన జిల్లాని అన్నపూర్ణ జిల్లాగా పేరు వచ్చే విధంగా బ్యారేజ్ ని నిర్మించారు . ఇలాంటి ఇంజనీర్లు మన భారత దేశంలో మరల పుట్టాలి అని తెలియజేశారు.రామదండులి సభ్యుడు నూకరాజు మాట్లాడుతూ కాటన్ గారి 223వ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు .ఈ భూమ్మీద ప్రకృతిని వ్యతిరేకించినవారు బాగుపడిన సందర్భాలు లేవు. కాబట్టి ఎవరూ కూడా ప్రకృతిని వ్యతిరేకించకూడదు అని తెలియజేశారు. శుభకార్యాలు అప్పుడు మనకి నచ్చని ఆహార పదార్థాలని చాలా పాడు చేస్తున్నాము .ఒక శుభకార్యం లో పాడైన ఆహార పదార్థం ఒక కుటుంబానికి జీవితాంతం సరిపోతుంది. కాబట్టి ఎవరికి వారు ఆహార పదార్థాలు పాడు చేయకుండా ఉండాలని తెలియజేశారు. మన తల్లి ఎంతో కష్టపడితే ఈ భూమ్మీదికి రావడం జరిగింది, ఏదో ఒకనాడు భూమిని వదిలి వెళ్ళిపోతాము మనం శాశ్వతం కాదు ,కానీ శాశ్వతంగా ఉండే వాటికోసం తాపత్ర పడుతున్నాము. అలాంటి మనసుని హృదయాన్ని మార్చుకోవాలి. శాశ్వతంగా ఉండే వాటి గురించి తాపత్రపడాలని తెలియజేశారు . రామదండు ఆధ్వర్యంలో గంగానమ్మకి 216 కలిశాలతో జలాభిషేకం జరిగిన తర్వాత దెందులూరు గ్రామంలోని పంటలు అభివృద్ధి చెందటం ప్రజలు ఆనందంగా సంతోషంగా ఉన్నారని విషయాన్ని గమనించమని తెలియజేశారు. రైతులు బాగుంటే ప్రజలందరూ బాగుంటారు అనే ఉద్దేశంతో లిరామదండులి జూన్ 11 వ తారీఖున లిఏరువాక పౌర్ణమిలి కార్యక్రమాన్ని చేయటానికి సిద్ధపడుతుంది. ఈ కార్యక్రమంలో సుమారు లి58 నాగళ్లతోలి భూమిని దున్ని సాంప్రదాయ పద్ధతుల్లో పూజా కార్యక్రమాలు చేసి భూమిని దున్నటం జరుగుతుందని ,రైతులందరూ ఈ కార్యక్రమం పాల్గొనాలని తెలియజేశారు.

# నీళ్ల కోసమే తెలంగాణ

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి మే 15:** తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కాబోతున్న మీ అందరికీ అభినందనలు నీళ్లు మన నాగరికత.. నీళ్ల కోసమే తెలంగాణ ఉద్యమం పుట్టింది నీళ్ల కోసం మొదలైన మన ఆకాంక్షనే రాష్ట్రాన్ని సాధించి పెట్టింది ఇది ఉద్యోగం కాదు.. ఒక భావోద్వేగం.. ఆ భావోద్వేగానికి మీరే ప్రతినిధులు భావోద్వేగంతో కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధి పొందాయి 2 లక్షల కోట్లు ఖర్చుపెట్టినా తెలంగాణలో ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు పూర్తి కాలేదు తెలంగాణ వచ్చి పదేళ్లయినా ప్రాజెక్టులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదు ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? మేధావులు, ఉద్యోగులు ఈ విషయంపై ఆలోచన చేయాలి ప్రాజెక్టులను పూర్తి చేయాలనే సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తుంది అందుకే నీటిపారుదల శాఖలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తున్నాం ఈ పదిహేను నెలల్లో ఒక నీటిపారుదలశాఖలోనే 1161 ఉద్యోగా ఖాళీలను భర్తీ చేశాం అత్యంత ప్రాధాన్యమైన శాఖ నీటిపారుదల శాఖ అందుకే ఆనాడు ఇరిగేషన్ ప్రాధాన్యతగా తీసుకుని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు కట్టారు గతంలో కట్టిన సాగునీటి ప్రాజెక్టులు ఎన్ని ఉపద్రవాలు వచ్చినా ఇప్పటికీ చెక్కు చెదరలేదు.కానీ కాళేశ్వరం మూడేళ్ళలోనే కట్టడం, కూలడం రెండూ జరిగిపోయాయి లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో 50 వేల ఎకరాలకు కూడా సాగునీరు ఇవ్వలేకపోయారు కట్టిన మూడేళ్లలో కుప్పకూలిన ప్రాజెక్టు భూ ప్రపంచంలో కాళేశ్వరం మాత్రమే ఎలా కట్టకూడదో, ఎలా కడితే ప్రజలకు నష్టం జరుగుతుందో అనే దానికి ఉదాహరణ కాళేశ్వరం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు కట్టిన చోట కనీసం సాయిల్ టెస్ట్ చేయలేదు 80 వేల పుస్తకాలు చదివిన వ్యక్తి ఇంజనీరుగా మారి కట్టిన కాళేశ్వరం పరిస్థితి ఇది ఇంజనీర్ల పని ఇంజనీర్లే చేయాలి.. రాజకీయ నాయకుల పని రాజకీయ నాయకులే చేయాలి ఇంజనీర్లు తమ విచక్షణతోనే పనిచేయాలి పరిమిత జ్ఞానంతో రాజకీయ నాయకులు చెప్పే మాటలు వింటే నష్టపోయేది మీరే గత ప్రభుత్వ హయాంలో లోపభూయిష్ట నిర్మాణాలతో ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఎప్పుడు ఏది కూలుతుందో తెలియని పరిస్థితి ఎవరి నిర్లక్ష్యంతో ఎస్ఎల్బీసీ పూర్తి కాలేదో అందరికీ తెలుసు తెలంగాణ ప్రజల బిగ్గెస్ట్ సెంటు మెంట్ నీళ్లు నీళ్లు అందించే సాగునీటి ప్రాజక్టుల నిర్మాణంలో జాగ్రత్తలు పాటించాలి ఎసెల్బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తాం గ్రూప్ వన్ నియామకాలను అడ్డుకోవడం వెనక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో తెలుసు త్వరలోనే గ్రూప్స్ ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం

# ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటం

◆ **సిపిఐ మండల కార్యదర్శి కే సహదేవ్ డిమాండ్**




**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, మే 15:** నిత్యం ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యల పైన యాప్రాల్ లో ప్రభుత్వ భూమి 171 సర్వే నెంబరు 128 సర్వే నెంబరు 124 సర్వే నెంబరు కబ్జాలకు గురి అవుతుందని ఎన్నోసార్లు ఎమ్మార్వోకి కలెక్టర్ కి ప్రభుత్వ భూములను కాపాడాలని ధర్నాలు చేసి వినతిపత్రం ఇచ్చినా గాని ఫలితం లేకుండా పోయిందని సిపిఐ మండల కార్యదర్శి సహదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు . గురువారం యాప్రాల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ప్రభుత్వ భూములన్ని కబ్జాలకు గురి అవుతున్నాయని అట్టి భూములను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని ఇంల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టేయాలని రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులందరికీ బ్యాంకు ఎలాంటి షెడ్యూల్ లేకుండా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ రాష్ట్ర ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు కే రవి చందర్ కార్మికులు నిత్యం ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు ఆటో కార్మికులు భవన నిర్మాణ కార్మికులు మున్సిపల్ ఉద్యోగులు నిత్యం ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన ఏఐటీయూసీ ఎన్నో పోరాటాలు నిర్వహించిందని ఆయన తన ప్రసంగంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి జంగయ్య మండల సహాయ కార్యదర్శి పి చంద్రయ్య ఏఐటీయూసీ నాయకులు బి నరేంద్ర చారి యాప్రాల్ శాఖ కార్యదర్శి వై వెంకటేష్ ఏ బాబు జి గణేష్ హెచ్ విజయ్ కుమార్ మహిళా సంఘం నాయకురాలు ఎన్ సంతోష ఎన్ పద్మ డి ముత్యాలు సిపిఐ శాఖ నూతన కమిటీ భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ యాప్రాల్ శాఖ నూతన కమిటీ ఎన్నిక శాఖ కార్యదర్శిగా వై వెంకటేష్ సహాయకార్యదర్శిగా జి గణేష్ విజయ్ కుమార్ తో పాటు 11 మంది కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది

# చిన్నరాయిని చెరువు ముంపు ప్రాంతాలను పరిశీలించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, మే 15:** అల్వాల్ డివిజన్ లోని చిన్న రాయిని చెరువు ను దాని పరిసర ప్రాంతాలను జిహెచ్ఎంసి అధికారులతో కలసి మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం సమీక్షించారు. చిన్న రాయిని చెరువు ఎగువ ప్రాంతాల నుండి వచ్చే నీటితో దాని ఆనుకున్న జానకి నగర్ లోని ఇండ్ల లోపలకి చేరడంతో అసౌకర్యానికి గురి అవుతున్నారని దిగువ ప్రాంతానికి నీటిని పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను కోరారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్ జలమండలి శాఖ స్థానిక మున్సిపల్ అధికారులు హాజరైనారు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శుక్లజ అనిత అల్వాల్ డి ఈ ప్రశాంతి ఏఈ వరుణ్ దేవ్ జలమండలి అధికారి సాంబయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు డోలి రమేష్ శ్రీనివాస్ యాదగిరి గౌడ్ ప్రేమ్ కుమార్ శరన్ గిరి పవన్ అరుణ్ కాలనీవాసులు హరిబాబు తదితరులు పాల్గొన్నారు





# భాజపా టిడిపి జనసేన కూటమి బలోపేతానికి మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు వెళ్లాలి

**దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ భాజపా కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ**



**దెందులూరు మే 15 నవభూమి** భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం జనసేన కూటమి బలోపేతానికి అందరూ సమన్వయంతో మూడు పార్టీలను గౌరవిస్తూ అందరూ కలిసి మెలిసి ముందుకు వెళ్లవలసిన అవసరం ఉందని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్యకృష్ణ అన్నారు. గురువారం దెందులూరు నియోజకవర్గం, ఏలూరు రూరల్ మండలం, ప్రత్తికోళ్లలంక గ్రామంలో... భారత జనతా పార్టీ(%దీజ్రీ%)లో ఉన్న కార్యకర్తలను చిన్న చూపు చూడటంతో ఆ గ్రామంలో చిన్న చిన్న సమస్యలు ఉండటంతో... అక్కడ సమస్యను పరిష్కరించడానికి...భారత జనతా పార్టీ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ శ్రీ గుమ్మడి చైతన్య కృష్ణ, ఏలూరు రూరల్ మండల ప్రెసిడెంట్ శ్రీ శంకారపు సుబ్రహ్మణ్యం , మాజీ ప్రెసిడెంట్ శ్రీ వేగుంట దుర్గా మల్లేశ్వర చౌదరి , మండల ఎస్సీ మోర్చా ప్రెసిడెంట్ శ్రీ బోడిగడ్డ సుభాకర్ ,మరియు బీజేపీ కార్యకర్తలు వెళ్లి ఆ గ్రామంలో ఉన్న పెద్దలను కలిసి సమస్యను పరిష్కరించడం జరిగింది... మళ్ళీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూసుకుంటామని ఆ గ్రామ పెద్దలు మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

# దెందులూరు హై స్కూల్‌లో శిక్షణ తరగతులు పరిశీలించిన దెందులూరు మండల విద్యాశాఖ అధికారి అన్నమ్మ



**దెందులూరు మే 15 నవభూమి** దెందులూరు మండలం దెందులూరు శ్రీమతి గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాల నందు పదవ తరగతిలో ఫెయిల్, అయినా విద్యార్థులకు,అన్ని సబ్జెక్టులకు, రోజువారి టైం టేబుల్ ప్రకార%శీ%, విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రత్యేక తరగతులు జరుగుతున్నది ఈరోజు సబ్జెక్టు వారీగా ఫిజికల్ సైన్స్, మరియు సోషల్ సబ్జెక్టు కు ప్రత్యేక తరగతులు జరుగుచున్నవి ఈ ప్రత్యేక తరగతులను దెందులూరు (ఎంఈఓ )మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి కే అన్నమ్మ గారు ప్రత్యేక తరగతులను సందర్శించి ఈ యొక్క ప్రత్యేక తరగతుల్లో,ఉపాధ్యాయ చేత తెలియని విషయాలు తెలుసుకుని, ఇంటిదగ్గర రాత్రి పది గంటల వరకు చదువుకోవాలని విద్యార్థులకు తెలియజేసినారు,అవి చదువుకొని అందరూ పాస్ అవ్వాలని ఆకాంక్షించారు ఈ పాఠశాలలో రోజు ప్రత్యేక తరగతులు జరగడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు వారిని ఉపాధ్యాయులను అభినందించారు, ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి మల్లికార్జున రావు గారు పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బి గణేష్ గారు, పదవ తరగతి విద్యార్థులకు సోషల్ బోధిస్తున్నటువంటి మల్లికార్జున రావు, గ్రంథా పాలకులు గుళ్ళపూడి వెంకటేశ్వరరావు,రికార్డు సహాయకులు జీ వెంకటేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు,

# అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి అన్నమ్మ ,సూపర్వైజర్ చిట్టెమ్మ

**దెందులూరు మే 15 నవభూమి** ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాలను నిర్వహించాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ అంగన్వాడి కేంద్రాలను శుభ్రంగా ఉంచుతూ నాణ్యమైన మంచి పౌష్టహారాన్ని అంగన్వాడీ టీచర్లు చిన్నారులకు గర్భిణీలకు భారంతులకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని దెందులూరు మండల విద్యాశాఖ అధికారి అన్నమ్మ అన్నారు. గురువారం దెందులూరు బాలిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని దెందులూరు సెక్టార్ సూపర్వైజర్ చిట్టమ్మతో కలిసి విద్యాశాఖ అధికారి అన్నమ్మ పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి నిర్వహణ పట్ల ఎంఈఓ అన్నమ్మ సంతృప్తి వ్యక్తం చేశారు

